విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 5 మే 2024 8పేజీలు

తిరుపతిలో...

అందరూ వైసీపీ అభ్యర్థులే

ఓటర్లు ఆలోచించి తీర్పునివ్వాలి : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

తిరుపతిలో ప్రధాన పార్టీల అభ్యర్థులందరూ వైసీపీకి చెందిన వారేనని... ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి తీర్పు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి తరపున సీపీఐ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మురళిని గెలిపించాలని కోరుతూ తిరుపతిలో శనివారం రోడ్ షో నిర్వహించారు. మొదట బాలాజీ కాలనీ లోని జ్యోతి రావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వివరాలు మెయిన్‌లో

ఎర్రజెండాతోనే పేదల బతుకులు బాగు

సీపీఐ అభ్యర్థి మురళిని గెలిపిద్దాం : ఇండియా కూటమి నేతల పిలుపు

పేదల బతుకులు బాగు పడాలంటే ఎర్రజెండాను ఆదరించాలని... అందుకోసం తిరుపతి శాసనసభ స్థానం ఇండియా కూటమి తరపున సీపీఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మురళిని గెలిపించాలని ఇండియా కూటమి నేతలు పిలుపునిచ్చారు. తిరుపతి నగర పరిధిలోని లెనిన్ నగర్, ప్రగతి నగర్, గరుడాద్రి నగర్, పార్వతీపురం, నారాయణ పురం, కొరమేనుగుంట ప్రాంతాల్లో మురళిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ సీపీఐ, సీపీఎం,ఆమ్ ఆద్మీ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

వివరాలు మెయిన్‌లో

పోస్టల్ బ్యాలెట్ పారదర్శకంగా నిర్వహిద్దాం

-కలెక్టరు ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆది, సోమవారాల్లో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ అత్యంత పారదర్శ కంగా నిర్వ హిద్దామని కలెక్టరు

2

జగన్‌కు ఓటు వేస్తే ...

పథకాలన్నీ కొనసాగింపు

- చంద్రబాబుకు పొరపాటున ఓటేస్తే పథకాలన్నీ ముగింపు
- పలమనేరు సిద్ధం సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి

2లో

పోస్టల్ బ్యాలెట్ పారదర్శకంగా నిర్వహిద్దాం

(మొదటి పేజీ తరువాయి) ప్రవీణ్ కుమార్ ఆదేశిం చారు. తిరుపతి కలెక్టరేట్ లో శనివారం జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారులతో కలిసి అన్ని నియోజక వర్గాల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి, అత్యవసర శాఖలో పనిచేసే ఉద్యోగులు, అత్యవసర సర్వీసుల శాఖలు, పోలింగ్ విధులకు హాజరయ్యే మీడియా వారికి అథారిటీ లెటర్ మేరకు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు ఎవరైతే నిర్ణీత దరఖాస్తులో గడువులోపు ఫారం 12, 12డీ సమర్పించిన వారు ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించు కోవచ్చన్నారు. హెూం ఓటింగ్ 6వ తేదీ నుంచి పక్కాగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం పారదర్శంగా పక్కాగా చేపట్టాల న్నారు. ఈవీఎం కమిషనింగ్ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఆదివారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయుచున్న అభ్యర్థులకు సమాచారం అందించి ఈవీఎంల కమిషనింగ్ కు ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఈవీఎంల కమిషనింగ్ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించినవి ప్రారంభించాల న్నారు. 6న మధ్యాహ్నం నుంచి పార్లమెంటు నియోజకవర్గ ఈవీ ఎం ల కమిషనింగ్ చేపట్టి ఏడో తేదీ నాటికి పూర్తి చేయాల్సి ఉం టుందన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈవీఎంల కమిషనింగ్ లో సెక్టరల్ అధికారులను భాగస్వాములు చేయాలన్నారు. అంతేకాకుండా ఆది, సోమవారాల్లో పోస్టల్ బ్యాలెట్ సమాంతరంగా ఉంటుందని... ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సంబందించి వారికి ఏ నియోజక వర్గంలో అయితే ఓటు ఉంటుందో ఆ నియోజక వర్గం నిర్దేశిత ఫెసిలిటేశన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం సవరించిన నిబంధన 18ఏ ప్రకారం పోస్టల్ బ్యాలెట్ వినియోగిం చుకున్న ఉద్యోగులు తప్పనిసరిగా ఫెసిలిటేషన్ కేంద్రంలోని డ్రాప్ బాక్స్ లో తప్పనిసరిగా బ్యాలెట్ ను వేయాలన్నారు. ఇతర జిల్లాలో ఓటు కలిగి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు తిరుపతి నగరం న్యూ బాలాజీ కాలనీలో గల శ్రీవేంకటేశ్వర హైస్కూల్ క్యాంపస్ తమ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకోవాలని సూచించారు. అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కొరకు కంపార్ట్మెంట్ ఏర్పాటు ఉండాలన్నారు. ఏజెంట్ల సమక్షంలో మైక్రో అబ్జర్వర్ ఏర్పాటుతో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత సదరు పోస్టల్ బ్యాలెట్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థుల సమక్షంలో సంబంధిత నియోజకవర్గం ఇంటీరిం స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలన్నారు. కౌంటింగ్ కొరకు ప్రోటోకాల్ ప్రకారం తేవాల్సి ఉంటుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కోసం విధులు కేటాయించబడిన సిబ్బందికి కనీస సౌకర్యాలు తప్పక కల్పించాలన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం :కామిరెడ్డిరాజారెడ్డి

విశాలాంధ్ర - నాయుడు పేట: నాయుడు పేట పట్టణం ఏ.ఎల్.సీ.ఎం.గ్రౌండ్ నందు నాయుడు పేట ఫుట్బాల్ క్లబ్ వ్యవస్థాపకులు రాకేష్ కుమార్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో ఫుట్బాల్ సమ్మర్ క్యాంప్ ప్రారం భించారు.సమ్మర్ క్యాంపుకు హాజరైన చిన్నారులకు రాజారెడ్డి పౌష్టిక ఆహారం అందజేశారు. ఈసందర్భంగా చిన్నా రుల ఉద్దేశించి రాజారెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. సంఘసంస్కర్త గురజాడ అప్పారావు చెప్పినట్లు, తిండిగలిగితే కండగలదో- కండగలిగినవాడే మనిషోయ్.. అని చిన్నారులకు తెలిపారు. ఆరోగ్యకరమైన సమజ నిర్మాణం జరగాలంటే, బలమైన భావి భారత పౌరులు అవసరమని ఆయన తెలిపారు. అనంతరం నాయుడుపేట ఫుడ్ బాల్ క్లబ్ వ్యవస్థా పకులు సవరముత్తు రాకేష్ కుమార్ మాట్లాడుతూ, తాము ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో నెలరోజులపాటు కోచ్ లు నాని ఆధ్వర్యంలో ఈ ఫుట్బాల్ క్యాంప్ కొనసాగిస్తున్నట్లు రాకేష్ తెలి పారు. ఆసక్తి కలిగిన చిన్నారులు తమను సంప్రదిస్తే, వారికి తర్ఫీదు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ పరిధిలో పలువురు చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పథకాలన్నీ కొనసాగింపు

విశాలాంధ్ర - పలమనేరు : మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావు. ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగిఇస్తామని అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు అవుతాయని సీఎం జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్ వద్ద ఎన్నికల ప్రచార సభలో సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ఎన్నికల్లో చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి సాధ్యం కాని మేనిఫెస్టోలతో మీ ముందుకు వస్తున్నారని చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తల పెట్టడమే అవుతుందన్నారు.చంద్రబాబును నమ్మితే ఏమౌతుంది. మళ్లీ చంద్రముఖి నిద్రలేస్తుంది. లకలకా..లకలకా అంటూ మీ తలుపు తడుతుందన్నారు.దేవుడి దయతో మీ అందరి చల్లని దీవెనలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడూ చూడని మార్పులు తీసుకువచ్చారని గతంలో ఎప్పుడూ జరగని విప్లవాలను మీ బిడ్డ తీసుకువచ్చారని గుర్తు చేశారు. గతంలో ఎప్పుడూ జరగని విధంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు బటన్ నొక్కడం...నేరుగా నా అక్కచెల్లమ్మల కుటుంబాల ఖాతాల్లోకి జమ అవుతున్నాయి. నేరుగా వారి చేతికే డబ్బులు వెళ్లిపోతాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు.మీ బిడ్డ పాలన కంటే ముందు ఈ మాదిరిగా బటన్లునొక్కడం అన్నది, ఈ మాదిరిగా డబ్బులు నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి ఇన్ని పథకాల ద్వారా వారి చేతికే రావడం అన్నది ఇంతకు ముందు ఎప్పుడైనా జరిగిందా? గతంలో ఎప్పుడూ చూడని విధంగా ఈ 59 నెలల పాలనలో 2.31 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి. మీ బిడ్డ పాలన రాక ముందు వరకూ రాష్ట్రంలో మొత్తం 4 లక్షల ఉద్యోగాలు ఉంటే...మీ బిడ్డ వచ్చిన తర్వాత మరో 2.31 లక్షల ఉద్యోగాలు... కేవలం ఈ 59 నెలల కాలంలోనే నెరవేర్చామని తెలిపారు.మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం మనదే అన్నారు.గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు తల్లులను ప్రోత్సహిస్తూ ఏ అక్కా...ఏ చెల్లెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన, ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, నా అక్కచెల్లెమ్మల పేరిట 31 లక్షల ఇళ్ల స్థలాలు వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమంతో పాటు అందులో 20 లక్షల ఇళ్లు కడుతున్న కార్యక్రమం కూడా చేపట్టామన్నారు.అక్కచెల్లెమ్మల కోసం మహిళా సాధికారత కోసం మన ప్రభుత్వం దేశంలో ఉందన్నారు.నా అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్, రైతన్నలకు పెట్టుబడికి సహాయంగా రైతుభరోసా రైతన్నలకు ఓ ఉచిత పంటలబీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గం.ల ఉచిత విద్యుత్, ఆర్బీకే వ్యవస్థ లు తీసుకురావటం జరిగిందన్నారు.స్వయం ఉపాధికి అండగాలి తోడుగా ఉంటూ సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకో నేతన్న నేస్తం, మత్స్యకారులకు ఓ మత్స్యకార భరోసాతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు, పక్కనే తోపుడు బళ్లలో ఉన్నవాళ్లకు, ఇడ్లీ కొట్టు పెట్టుకున్న వాళ్లకు, శ్రమజీవులకు తోడుగా ఉంటూ ఓ చేదోడు, ఓ తోడు అనే పథకం అందిస్తున్నామన్నారు. మళ్లీ ఇదే ముగ్గురూ కూటమి వంటి మోసగాళ్లతో వ్యక్తులతో మనం యుద్ధం చేస్తున్నామని మళ్లీ వాలంటీర్లు ఇంటికే రావాలన్నా.. పేదవాడి భవిష్యత్ బాగుపడాలన్నా.. పథకాలన్నీ కొనసాగాలన్నా.. లంచాలు, వివక్ష లేని పాలన జరగాలన్నా.. మన పిల్లలు, వారి బడులు, వారి చదువులు ఇవన్నీ బాగుపడాలన్నా.. మన వ్యవసాయమూ, హాస్పిటల్ మెరుగుపడాలన్నా.. ఇవన్నీ జరగగాలంటే ఏం చేయాలి? ఏం చేయాలి? రెండు బటన్లు ఫ్యాన్ మీద నొక్కాలి. నొక్కితే 175 కు 175 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 ఎంపీ స్థానాలు తగ్గేందుకు వీలే లేదు మీరు సిద్ధమేనా? అని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

FormatC-1

(for candidate to publish in Newspapers ,TV) Declaration about criminal cases
(As per the judgment dated 25thSeptember, 2018, of Hon'ble Supreme Court in
WP(Civil)No.536 of 2011(Public Interest Foundation &Or's. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **P. MURALI, D.NO. 19-13-4/17, LENIN NAGAR, NEAR SRINIVASA KALYANA MANDAPAM, TIRUPATHI, TIRUPATHI DISTRICT, ANDHRAPRADESH - 517501**

Name of political party : **COMMUNIST PARTY OF INDIA**

name of the constituency :**176 - TIRUPATHI,**

Name of Election :**ANDHRAPRADESH STATE LEGISLATIVE ASSEMBLY 2024 (GENERAL)**

I, **P. MURALI**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Cr. No	Sec. of Law	Police station	Stage of the Cases
1	457/2022	U/s 151 Crpc Date: 29.11.2022	Alipiri	Bound Over
2	232/2020	U/s 151 Crpc Date; 17.11.2022	SVU	Bound Over
3.	66/2015	U/s 151 Crpc Date: 14.05.2015	Tirupathi Rural	Bound Over
4.	71/2017	U/s 151 Crpc Date: 24.07.2017	Srikalahasthi town	Bound Over
5.	80/2015	U/s 151 Crpc Date:23.03.2015	Tirupathi East	Bound Over
6	323/2011	U/s 151 Crpc Date: 08.11.2011	Tirupathi East	Bound Over
7	57/2015	U/s 447, 427 r/w 149 IPCDate: 13.01.2013	SVU Campus	Bound Over
8	513/2021	U/s 151 Crpc Date: 22.07.2021	Tirupathi East	Bound Over
9	37/2010	U/s 151 Crpc Date: 16.02.2010	Tirupathi East	Bound Over
10	11/1012	U/s 151 Crpc Date: 22.02.2012	SVU Campus	Bound Over
11	191/2010	U/s 151 Crpc Date:06.12.2010	Puttur Urban	Bound Over

B)Details about cases of conviction for criminal offences

Sl. no.	Name of the Court& date(s) of order(s)	Description of offence & punishment imposed	MaximumPunishment Imposed
	NIL	NIL	NIL

Sd/- P. MURALI,
TIRUPATHI ASSEMBLY CONSTITUENCY

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు పనిచేయండి

- జనసేన రాజంపేట పార్లమెంట్ పరిశీలికులు

విశాలాంధ్ర - పుంగనూరు: నియోజవర్గ పరిధిలో ఉన్న జనసేన పార్టీ మండల అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా జనసేన రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు శ్రీనివాసరాజు శనివారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య చిన్న చిన్న గొడవలు వదిలి సమన్వయం చేసుకొని ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు కోసం మనమంతా ఈ పది రోజులు పాటు గట్టిగా పని చేయాలని సూచించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు మనమంతా పని చేయాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రంలో ఉన్న అవినీతి దుర్మార్గపు దౌర్జన్యం ప్రభుత్వాన్ని పారదోల్లడం కోసం మన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ఏర్పాటుకు కృషిచేసి తక్కువ సీట్లు తీసుకుని కేవలం రాష్ట్ర భవిష్యత్తు కోసం ముందుకు వెళ్లడం జరిగిందన్నారు ప్రజా ప్రభుత్వం రావడం కోసం మీరంతా సైనికుల పనిచేసే ఎన్ డి ఏ అభ్యర్థులతో సమ న్వయం చేసుకోవాలని చిన్నచిన్న లోపాలను పక్కనపెట్టి అభ్యర్థులతో కలిసి ముందుకు వెళ్లాలని కోరడం జరిగింది ఇరు పార్టీల మధ్య సమన్వ యం లోపించిన వాటిని సరి చేయడం కోసం మేము అవస రమైతే అభ్యర్థులతో నేరుగా మాట్లాడడం జరుగుతుందన్నారు ఎన్డీఏ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న చల్లా బాబు రెడ్డిని రాజంపేట ఎంపీగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి పగడాల రమణ రాయలసీమ ప్రచార కమిటీ సభ్యులు చైతన్య రాయల రూరల్ అధ్యక్షుడు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ మండల పార్టీ నాయకులు బాలాజీ నాయక్ హరి నాయక్ బొడ్డు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గజమాలతో సత్కరించిన ఢిల్లీబాబు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి ఎం థామస్ సతీమణి శాంతిరెడ్డిని ఆర్కే విబి పేట గ్రామంలో శనివారం గజమాలతో మండల యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి ఢిల్లీ బాబు ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగేశ్వర రాజు, చంద్రమోహన్ రెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

వైసీపీని ఓడిద్దాం...దళితుల హక్కులను కాపాడుదాం

విశాలాంధ్ర - తిరుపతి : వైసీపీ ప్రభుత్వంలోని జగన్మోహన్ రెడ్డిని ఓడించి ....దళితుల హక్కులను కాపాడుదామని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు పిలుపునిచ్చారు . తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు . ఈ సందర్భంగా భాగ్యారావు మాట్లాడుతూ దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న అనేక రకాల దాడులు , మోసాలపై కరపత్రాలు ఆవిష్కరించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు . అందులో భాగంగానే తిరుపతి ప్రెస్ క్లబ్ లో కరపత్రాలు ఆవిష్కరించి పాతి కేయల సమావేశం నిర్వహించామన్నారు . దళితులను అమరావతి ప్రాంతంలోని అసైన్ రైతులను , రైతు కూలీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేసినట్లు చెప్పారు . దళితులకు చెందిన 27 పథకాలు రద్దు చేసిన దళిత ద్రోహి జగన్ కు వ్యతిరేకంగా దళితులు ఓట్లు వేయాలని ఆయన పిలుపునిచ్చారు . రాష్ట్రంలో దళితుల పై అత్యాచారాలు, హత్యలు, దాడులకు పాల్పడిన హంతకులు ఎమ్మెల్సీ అనంత బాబు , తోట త్రిమూర్తులకు జగన్ మద్దతు ఇవ్వటం దళితులపై దాడులను ప్రభుత్వమే ప్రోత్సహించటం అవుతుందన్నారు . దళిత డాక్టర్ సుధాకర్, చీరాల కిరణ్ కుమార్ ఉసురు జగన్‌కు తగులుతుందని ఆయన చెప్పారు . మద్యం వ్యాపారం చేసుకోవ డానికి జగన్ సిఎం అయ్యారా అని మేళం భాగ్య రావు దుయ్యబట్టారు . 130 సార్లు భటన్ నొక్కినట్లు చెప్పుకుంటున్న జగన్ కు వ్యతిరేకంగా దళితులు ఒక్కసారి ఓటు బటన్ నొక్కటానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షురాలు సంధ్యా రాణి , ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తం హరిబాబు తదితరులు పాల్గొన్నారు

రూ.1,38,700ను సీజ్ చేసిన చెక్‌పోస్ట్ తనికీ బృందం

విశాలాంధ్ర - గుడిపాలం : గుడిపాల మండలంలోని గొల్లమడుగు చెక్‌పోస్ట్ వద్ద చేపట్టిన వాహన తనిఖీలలో బాగంగా ఎటువంటి రసీదు లేకుండా తరలిస్తున్న రూపాయలు 1,38,700 నగదును సీజ్ చేసినట్లు ఎస్ఎస్టి టీం లీడర్ గణపతి తెలిపారు. 0463 గల టాటా ఏ ఎ సి వాహనం తమిళనాడులోని వేలూర్ నుండి రామ సముద్రం వెళుతున్న వాహనం, జి.సునీల్ అనే వ్యక్తి నుండి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న సిబ్బంది ఏ ఆర్ ఎస్ఐ.నాగరాజు, శ్రీనివాసులు, హెడ్‌కానిస్టేబుల్ పి.మునిరత్నం, కానిస్టేబుల్ శ్రీహరి, యం.రాజశేఖర్ పాల్గొన్నారు. ఇప్పటి వరకు సీజ్ చేసిన మొత్తం రూపాయలు 9,44,290. ఈ పట్టుబడిన నగదు ను సరియైనబిల్లుల సమర్పించి తిరిగి పొందవచ్చని ఎస్ ఎస్ టీం గణపతి అన్నారు.

Format C-1

Declaration About Criminal Cases (As Per the Judgement Dated 25th Sepetember 2018,, of Hon'ble Supreme Court in WP(Civil) No.5 36 of 2011 (Public Interest Foundation & Ors. Vs Union of Candidates & Anr.)

Name and Address of Candidate: **Daggumalla Prasada Rao**
S/O. Late D Luke
R/O. Villa no 207, Pooja First Leaf,
Road No.4, Journalist Colony, Gachibowli,
Hyderabad - 500032

Name of Political Party : **Telugu Desam Party (TDP)**
Name of Election : **General Elections HOP & APLA, 2024**
Name of Constituency : **25 Chittoor(SC) Parliamentary Constituency**

I, Daggumalla Prasada Rao, a Candidate for the above mentioned Election, declare for Public information the following details about my Criminal A ntecedents:

S. No	Pending Criminal Cses			Details about cases of Conviction of Criminal Offences	
	Name of Court	Case No and status of case.	Selection(S) of Acts Concerned and brief description of Offense (S)	Name of Court & Date(s) of Order(S)	Description of Offense (S) & Punishment imposed
1	Nil	Nil	Nil	Nil	Nil

Sd/- Daggumalla Prasada Rao, 25 Chittoor(SC) Parliamentary Constituency Candidate

Format C-1

(for the candidate to publish in the Newspapers, TV)

Declaration about criminal cases
(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No 536 of 2011 (Public Interest Foundation & others Vs. Union of India & Anr.)
Name and address of the Candidate - **CHEVIREDDY MOHITH REDDY, Old D. No. 1-04, New Door No. 1-32, Thummalagunta Village & Post, Tirupati Rural Mandal, Tirupati District, Andhra Pradesh - 517502**
Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**
Name of the Election: **GENERAL ELECTIONS TO THE LEGISLATIVE ASSEMBLY ANDHRA PRADESH STATE 2024**
Name of the Constituency: **166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY**

Sl. No	Name of the Court	Case No & Dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description off offence(s)
1	Principal Junior Civil Judge Court, Tirupati	FIR No.189 /2023 of Chandra giri P.S., Dated: 06.08.2023	Investigation Pending	Under Section 341283 R/w 34 IPC. The case is registered against me and others on the basis of report given by M. Purushotham Naidu HC., 723/TPT. It is alleged that I along with others had gone a rally near Chandragiri Clock Tower with black flags without raising any slogans without obtaining necessary permissions and gathered a crowd and caused inconvenience to the vehicular traffic.

(Sd/- CHEVIREDDY MOHITH REDDY)
166- CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY

టిడిపి ఎన్నికల ప్రచార జోరు

- ఓటరును ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సార్వత్రిక ఎన్నికలు భాగంగా సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. మండలంలో శనివారం తిమ్మ భూపాలపురం, పార్లపల్లి, పచ్చాలమ్మ కాలనీ, పల్ల మాల పంచాయతీలలో వివిఎస్‌పురం పంచా యతీలలో టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆది మూలం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేపట్టారు. ఆయన రాగానే స్థానిక నాయకులు, ప్రజలు పూలతో ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. పచ్చాలమ్మ కాలనీలో వికలాం గులు, వారు దాచుకున్న నగదు టిడిపి అభ్యర్థి చేతుల్లో గెలుపు ఉపయోగించాలని వికలాంగులు అందించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, గెలిపించాలని ఆదిమూలం కోరారు. కూటమి అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనుల గురించి తెలిపారు. చంద్రబాబు సీఎం అవగానే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారని చెప్పారు. ఆ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిం చారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు, మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయు డు, రాష్ట్ర మేదర సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ సుందర య్య, మాజీ జెడ్పిటిసి సునీత సుధాకర్ నాయుడు, రైతు సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్, సత్యవేడు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు ఎడాం వెంకటాచలం, మధు నాయుడు, సముద్రాల రవినాయుడు,దళితనాయకుడు భూపయ్య, రామనాథ్, బట్ట రమేష్ యాదవ్, పార్ల పల్లి దాము కార్యకర్తలు పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

థామస్కు ఓట్లు వేసి గెలిపించండి: థామస్ సతీమణి శాంతా రెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే నాయకుడు చంద్రబాబును సీఎంగా ఎన్నుకోవాలని, ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని కలికిరిండ్లు, ఇందిర కాలనీ, ఆర్కే బీబీపేట, దళిత వాడ, తదితర గ్రామాలలో పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు పూల వర్షంతో స్వాగతం పలికారు. డాక్టర్‌గా నా భర్త ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే ఓటర్లకు వివరించారు ఇంటింటా ప్రచారంలో భాగంగా ఓటర్లు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. మే 13న జరిగే ఎన్నికలలో రాష్ట్రంలో టిడిపి కూటమి అభ్యర్థులు విజయం సాధించిన జరుగుతుందన్నారు. ఆర్కేయూపేట గ్రామంలో ఓటర్లు పూల వర్షం కురిపించారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి డాక్టర్ థామస్ను గెలిపించాలని కోరారు. అదేవిధంగా చిత్తూరు ఎంపీగా దగ్గుమల్ల ప్రసాద్ రావు కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చిరునవ్వుతో పలకరిస్తూ ఓట్లను అడిగారు. అనంతరం యువ నాయకుడు ఢిల్లీ బాబు గజమాలతో శాంతా రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు నాయకుడు జనార్దన్ రాజు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వర రాజు, బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, జిల్లా మాజీ డిఎల్డిఏ చైర్మన్ తిరుమల నాథ్, టిడిపి నాయకులు రాము, హేమంత్ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, గణేష్ రాజు, రామ చంద్ర రాజు, పెద్దకుప్పయ్య, బాబు, రవికుమార్, సోమశేఖర్ యాదవ్, చంద్రమోహన్, కుమారస్వామి రాజు, దాము యువత కే కుమార్ , చంద్రశేఖర్, లక్ష్మీపతి, ముఖేష్, సతీష్, రాజశేఖర్, జనసేన ఇన్చార్జి పొన్న యుగంధర్, జనసైని కులు జ్యోతి, రాఘవ, శోభన్ బాబు, రూప్ శేఖర్ నరేష్, సురేష్, బిజెపి మండలపార్టీఅధ్యక్షులురాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పేదల ప్రగతికి ప్రతిరూపం జగనన్న

- ఎన్నికల ప్రచారంలో కృపాలక్ష్మి

విశాలాంధ్ర - కార్వేటినగరం: గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రతి పేద కుటుంభానికీ సంక్షేమ పథకాలు అందించి వారి ప్రగతికి ప్రతి రూపంగా నిలిచారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిధిలోని ముక్కరవానిపల్లి పంచాయతీలో ఎంపీపీ లతబాలాజీ , సర్పంచ్ గుణవతితో కలసి కృపలక్ష్మి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది దివంగగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి మాత్రమే అన్నారు. ఆయన స్ఫూర్తితో వైఎస్ జగన్ మోహన్రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అమలు చేశారన్నారు.దాదాపు ప్రతి కుటుంభానికీ లబ్ది చేకూరిందన్నారు. పార్టీ రహితంగా ఐదేళ్లూ పథకాలు అమలు చేసి సుఫరిపాలన అందించిన వైఎస్సార్సీపీ గెలుపుకు ఫ్యాన్ గుర్తుపై మరోసారి ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. - చంద్రబాబుకు గుణపాఠం తప్పదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కించపరిచి వారి మనోభావాలు దెబ్బతీసిన కూటమి పార్టీలకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వారంతా తగిన గుణపాం చెబు తారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. ఈ క్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారానికి విచ్చేసి ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టాభిరెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించారు. అలాగే దాసరినత్తం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ లతబాలాజీను సర్పంచ్ గుణవతి, లోకనాథంనా యుడు దంప తులు శాలువలు కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, మాజీ మండల కన్వీనర్ ధనంజయ వర్మ, జిల్లా కోశా ధికారి ధనంజయరెడ్డి, టెలికాం రాష్ట్ర కార్యదర్శి బండి జగదీష్రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి,రామిరెడ్డి, మురాజ్,డిల్లీరెడ్డి, వెంకట రమణారెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, ప్రేమనాధరెడ్డి నరేష్, శాంభశివారెడ్డి, చంద్ర బాబురెడ్డి, కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, భార్గవ్, సతీష్, తులసీ, వంశీ, మోహిత్, లడ్డు, నందగోపాల్,ప్రభాకర్, సుబ్రహ్మణ్యం రెడ్డి,అర్జునయ్య, పెరుమాళ్ చలపలయ్య, మురళీ, కేశవయ్య, దేవేంద్ర, నాగరాజరెడ్డి, మూర్తి,రమేష్, పురుషోత్తం పలువురు పాల్గొన్నారు.

ప్రజా సేవకు మరోసారి ఆశీర్వదించండి

- బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజాసేవకు తనను మరోసారి ఆశీర్వదించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా శనివారం ఆయన శ్రీకాళహస్తి మండలం కోదండ రామాపురం, సుబ్బానాయుడుకండ్రిగ, రామలింగాపురం, బొక్కసంపాలెం, పుల్లారెడ్డికండ్రిగ, అమ్మపాలెం, చుక్కలనిడిగల్లు, టిఎంవీకండ్రిగ, రాచగున్నేరి, చల్లపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బియ్యపు మధుసూదనరెడ్డికి స్థానికులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి శ్రీకాళహస్తిలోతనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్రి హేమభూషణ్ రెడ్డి, వయ్యాలకృష్ణారెడ్డి, బత్తిరెడ్డి, రామిరెడ్డి, శంకరరెడ్డి, మంగారెడ్డి, చంగల్ రాయులు, ముని కృష్ణారెడ్డి, గుణశేఖర్, బత్తిరెడ్డి, వేణురెడ్డి, జయకృష్ణారెడ్డి, సుందరరామిరెడ్డి, బత్తిరెడ్డి, మురగయ్య, గున్నయ్య, శంకరయ్య, మనోహర్, మధుసూదన్ రెడ్డి, రవీంద్రారెడ్డి, గంగి రెడ్డి, సురేంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Format C-1

Declaration about Criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **N. Venkategowda S/o N.Changegowda,** D.no.2-5, Thotakanuma ,Village & post,V.Kota mandal, 517424.

Name of the political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

*Name of constituency : **174- PALAMANER ASSEMBLY CONSTITUENCY**

I, **N. VENKATEGOWDA** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Date	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence (s)
1.	Senior Civil Judge and PRL JMFC, KGF, Kolar Dist. Karnataka	C.C.No.334/2024	Pending	Sec.138 of NI Act (Cheque Bounce) NEGOTIABLE INSTRU MENT ACT Section. 138,NI Act penalizes the dishonour of any cheque which has been issued in the discharge of the whole or part of " any debt or other liability". And the liability of the guarantor and principal debtor is coextensive.

(B) Details about cases of conviction for criminal offences : NO

S.No.	Name of the Court and dates of orders	Description of offence & punishment imposed	Maximum punishment imposed
NOT APPLICABLE			

N. VENKATE GOWDA

S/O N.change gowda,D.no. 2-5,thotakanuma Village & Post,

V.Kota Mandal, phone number 9980851166

తరువాయి 5వ పేజీలో

చిత్తూరును స్మార్ట్ సిటీగా చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర -చిత్తూరు :చిత్తూరును స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. శనివారం చిత్తూరు నగరంలోని చర్చి వీధి, మార్కెట్ చౌక్ లలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ జీజేఎం ఫర్ చిత్తూరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీ, టిఫిన్ సెంటర్లకు వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించి చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఎన్నికల్లో గెలిచిన వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. టీ దుకాణంలో టీ వేస్తూ చూపరులను ఆశ్చర్యపరిచారు. టిఫిన్ సెంటర్లో ఇడ్లీ, దోశలు పోశారు. ప్రజలకు అభివాదం చేస్తూ చర్చివీదిలో ప్రచారాన్ని సాగించారు. ఆటో డ్రైవర్లతో మాట్లాడి వాళ్ళ కుటుంబం సంక్షేమానికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు16 మేకలు మృతి

రూ, 2 లక్షల నష్టం-మేకల కాపరికి అస్వస్థత

విశాలాంధ్ర - వి.కోట: మండలంలో శనివారం మధ్యహ్నాం కురిసిన గాలి వడగండ్ల వర్షంతో పాటు పిడుగులు పడటంతో 16 మేకలు మృత్యువాత పడగా మేకల యజమాని అస్వస్థతకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే మండలంలోని అటవీ సరిహద్దు ప్రాంతం లోని బోయచిన్నాగనపల్లి పంచాయతీ రామనాథపురం గ్రామానికి చెందిన రైతు శంకరప్ప మేకలను పోషించుకుంటూ జీవనం సాగించేవాడు కాగా మేకలను మేపడానికి యథావిధిగా ఎప్పటిలాగే అడవిలోకి మేత కోసం మేకల మందను తోలుకెళ్లాడు. శనివారం మధ్యాహ్నాం ఉన్నట్టుండి వర్షంతో పాటు భారీ ఉరుములు రాగా .సమీపంలోని నాయకనేరి దుర్గం అటవీ ప్రాంతంలో ఉన్న చౌడేశ్వరి ఆలయం వద్ద తలదాచుకుంటున్న మేకల మందపై ఉన్నట్టుండి పిడుగు పడింది. దీంతో పిడుగుపాటుకు మేకలు మృత్యువాత పడ్డాయి .అదే సమయంలో మేకల యజమాని శంకరప్ప పిడుగుపాటు వల్ల స్పృహతప్పి పడిపోయాడు. అనంతరం కొంత సమయం తర్వాత తేరుకొని విషయాన్ని గ్రామస్తులకు తెలియజేయడం తో శంకరప్ప ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మేకల జీవనాధారంగా జీవించే శంకరప్పుకు జరిగిన నష్టం పై ప్రభుత్వం స్పందించి సహాయం చేయాలని కోరుతున్నారు.

చీళ్ళవారిపల్లిలో పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర - గంగవరం : గంగవరం పంచాయతీ పరిధిలోని చీళ్ళవారిపల్లిలో పలువురు వైకాపా నాయకులు మాజీ మంత్రి అమంˊనాథ రెడ్డి సమక్షంలో శనివారం సాయంత్రం తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన ముని వెంకటప్ప,, చరణ్, సురేంద్ర, గంగాధర్, సుబ్బయ్య,అమరనాథ్,హరీష్,గోపాల్, భరత్,గంగిరెడ్డి, బాలాజీ, చెంగప్ప, మరియు సుగుణమ్మ,, రూప, లోకేశ్వరి తదితరులు పార్టీలో చేరారు. అనంతరం మాజీ మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అన్ని అంశాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సూపర్ హిట్ లాంటి సూపర్ సిక్స్ పథకాలను ఉమ్మడి మేనిఫెస్టోగా రూపొందించడం జరిగిందని వివరించారు.

ఎన్నికల ప్రచారంలో ఎస్సీవి నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సత్యవేడు నియోజకవర్గం అభ్యర్థి కోనేటి ఆదిమూలం ఎన్నికల ప్రచారంలో శనివారం జరిగిన ప్రచారంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, ప్రస్తుత టిడిపి పార్టీ శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల ఇంచార్జ్ శ్రీ యస్. సి. వి నాయుడు పాల్గొన్నారు. పల్లమాల, పల్లమాల కండ్రిగ, పచ్చాలమ్మ కాలనీ, పార్లపల్లి గ్రామాలలో సత్యవేడు నియోజకవర్గం టిడిపి-జనసేన-బిజెపి కూటమి పార్టీలకార్యక్రమంనిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ సాదర స్వాగతం పలుకుతూ, పూలమాలలు శాలువాలతో సత్కారాల చేస్తూ, గ్రామాల్లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మావిల్లపల్లి సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, నారాయణ యాదవ్, భాస్కర్ నాయుడు, ప్రకాష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ లు, యంఆర్పీయస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

జనసేనలోకి భారీగా వలసలు

శెట్టిపల్లి భూ సమస్యకు ఎన్డీఏ ప్రభుత్వంలో పరిష్కారం :ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : శెట్టిపల్లికి చెందిన ముప్పయ్ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపిటీసి బాలమునికృష్ణల నేతృత్వంలో ముప్పయ్ కుటుంబాలు జనసేనలో చేరారు. తెలుగుదేశం..బిజేపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి వారిని జనసేనలోకి ఆహ్వానించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జనసేన ఎన్నికల గుర్తైన గాజు గ్లాసుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. ఆరు రోజుల్లో భూమన కుటుంబానికి తిరుపతి ప్రజలు రాజకీయ సన్యాసం కట్టబెట్టనున్నారని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. తిరుపతిలో ప్రజలకు శాంతి, రక్షణ జనసేన, టిడిపి, బీజేపీ కూటమితోనే సాధ్యమని ఆయన తెలిపారు. తిరుపతిలో ఏ వర్గమూ అసంతృప్తికి లోనుకాకుండా సేవ చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారని ఆయన చెప్పారు. శెట్టిపల్లి భూ సమస్యపై పవన్ కళ్యాణ్ దృష్టి సారించినప్పటికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఖచ్చితంగా పరిష్కరిస్తామని ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు నగరి నియోజవర్గం పుత్తూరు పట్టణంలో ఇండియా కూటమి ఉమ్మడి అభ్యర్థి రాకేష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ దేశంలో, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే దేశ అభివృద్ధి పురోగతి చెందుతుందని అన్నారు.రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ ఆర్ .బాబు, పిసిసి సభ్యులు నటరాజ మొదలియార్, డిసిసి జనరల్ సెక్రటరీలు ఢిల్లీ,చిరంజీవి రెడ్డి,ఎస్సీ నాయకులు, పుత్తూరు రూరల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేశవులు రత్నం,నగిరి మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుమార్, నగిరి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దివాకర్,గోపిరాయల్ ,సుమన్, వెంకటేష్, మహేష్,హరీష్, అజిత్,ప్రభాకర్,చిన్ని,సతీష్ ,రాజా,దేవ,విజయ్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎన్డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్‌లను గెలిపించాలని జనసేన ఇన్‌ఛార్జి వినుత కోటా ఓటర్లను అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా శనివారం శ్రీకాళహస్తి పట్టణంలో సీతాలమ్మ గుడి జంక్షన్ నుండి ఫైర్ ఆఫీస్ జంక్షన్ - బస్టాండ్ జంక్షన్ - విఎంసి జంక్షన్ - జయరామారావు వీధి జంక్షన్ - బేరివారి మండపం జంక్షన్ - బజార్ వీధి - తేరు వీధి - నెహ్రూ వీధి- సినిమా వీధి - బాబు అగ్రహారం - పి. వి. రోడ్డు గర్ల్స్ హై స్కూల్ మీదుగా ర్యాలీ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి టీడీపీ సుధీర్ రెడ్డి కి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ ఎంపీ స్థానానికి బీజేపీ వరప్రసాద్ కి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఉమ్మడి ప్రభుత్వం లో పవన్ కళ్యాణ్ , నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, జనసేన-టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

లాయర్లతో రాంకుమార్ రెడ్డిఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-వెంకటగిరి : వెంకటగిరి మున్సిపాలిటీలో పింజల వీరయ్య కళ్యాణమండపం లో లాయర్లకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా.. వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , సర్విజ్ఞ కుమార యాచంద్ర మస్తాన్ యాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి కి జనార్ధన్ రెడ్డి,రాజ్యలక్ష్మి ఎంత అభివృద్ధి చేశారో మీ అందరికి తెలుసు అని చెప్పారు. మీరందరూ ఈ ఎలక్షన్లో అత్యధిక మెజార్టీ గెలిపిస్తే ఈ 5 సంవత్సరాలు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని అని చెప్పారు. మీ యొక్క ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని భరోసా ఇచ్చారు.

టిడిపి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-వెంకటగిరి : అవినీతి, అక్రమాలు, అరాచకాల కారణంగా సర్వనాశమైన వెంకటగిరికి పూర్వవైభవం తేవడం కురుగొండ్ల తోనే సాధ్యం యువతకు ఉపాధి అవకాశాలు దక్కాలన్నా..కురుగొండ్ల రామకృష్ణ నీ ఆశీర్వదించండి టీడీపీ కూటమి అధికారంలోకి సూపర్ సిక్స్ పథకాలను అమలు పరిచేందుకు వీలుగా తెలుగుదేశం పార్టీ కూటమిని ఆశీర్వదించాలని వెంకటగిరి అభ్యర్థి కురుగోండ్ల రామకృష్ణ కోరారు. డక్కిలి మండలం చాపలపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కురుగొండ్ల రామకృష్ణ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ ని కమలం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వెలగపల్లి వరప్రసాద్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపు ఈ కార్యక్రమంలో అక్క నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్,, మాజీ జెడ్పిటిసి రామచంద్ర నాయుడు, ఇతర ముఖ్య నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచాంరంలో ముస్లింలు

విశాలాంధ్ర- వెంకటగిరి : వెంకటగిరి నియోజకవర్గ వైసిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుల్లి రాంకుమార్ రెడ్డి అదేశాలతోతిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ 6వార్డు ఎన్టీఆర్ కాలనీ నందు ముస్లిం మైనార్టీలు గడపగడపకు వైసిపిపార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ ,జనసేన ఉమ్మడి పార్టీలు, ముస్లిం మైనార్టీలకు చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ముస్లిం మైనార్టీలకు జరిగే అభివృద్ధి గురించి వివరిస్తూ. నేదు రుమల్లి రాంకుమార్ రెడ్డి మరియు ఎంపీ గురుమూర్తి అత్యధిక మెజార్టీతో గెలిపించి మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా గలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవక్ఫ్ బోర్డ్ మెంబర్పఠాన్ తాజుద్దీన్, 6వార్డు వైసిపి కౌన్సిలర్ మాడ జానకి రామ్ వైసీపీ నాయకులు బాబావలి, సర్దార్, రఫీ బాయ్, ఇర్షాద్, మస్తాన్ భాయ్, షావుల్, 7వ వార్డు ముస్లిం మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు..

ఇండియా కూటమి అధికారంలోకి వస్తే

రూ.2 లక్షల వరకు రైతుల రుణ మాఫీ: బత్తయ్య నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాహుల్ గాంధీ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతుల రుణాలను 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి మండలంలోని గోపాల కృష్ణపురం, కమకుత్తూరు, అక్కుర్తి, ఉడవలపాడు, ముచ్చివేలు ,ముద్దుముడి, మంగళ పూరి, యలివేడు, రెడ్డిపల్లి, ఓబిలాయపల్లి తదితర గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు విస్తృతంగా పర్యటించారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని పాకాల గ్రామ పంచాయతీ గుట్టకింద ఇండ్లు నందు శనివారం తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. ఈ నెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి పులివర్తినానిని ఎమ్మెల్యేగా, దగ్గు మళ్ళ ప్రసాదరావు ను ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రావు,కాలప్ప,డేవిడ్ సురేష్ ,లక్ష్మీపతి ,నవీన్ పాల్గొన్నారు.

ఓజిలిలో వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -ఓజిలి: పేద, బడుగు ,బలహీన , వర్గాల వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఓజిలి మండలంలో కొత్తచెరువు, అత్తివరం, తిరుమల పూడి, మాచవరం, ముమ్మాయపాలెం, మన వాలి తదితర గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యే గాను ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవీంద్ర రాజు, ఎంపీపీ అరుణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆదర్తి హరినాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి, రాజారాం రెడ్డి, మధు రెడ్డి ,పాల్చూరు పెద్ద వెంగయ్య యాదవ్, సర్పంచ్ గోపాలయ్య, మహేంద్ర, వేణు రెడ్డి, రాజారెడ్డి రఘు రామరాజు, వెంకట సుబ్బరాజు ,దామోదర్ రాజు జె సి ఎస్ ఖాదర్ బాషా పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ

చిత్తూరు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి టిక్కీ రాయల్

విశాలాంధ్ర -చిత్తూరు : అభివృద్ధికి పెట్టింది పేరు కాంగ్రెస్ పార్టీ నేనని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి టిక్కీ రాయల్చెప్పారు. శనివారం ఆయన చిత్తూరు నగరం కొంగారెడ్డిపల్లి లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్లలో ఇండియా కూటమితొ కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దేశంలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేష్, ఉదయ్ కుమార్, మధు కుమార్, సుమంత్, ఇజాక్ బాబు, సురేష్, లోకేష్, ఇక్బాల్ భాష, షణ్ముగం, ప్రవీణ్, విజయ గౌరీ, ధనలక్ష్మి, సుబ్బయ్య, చక్రం చందన పాల్గొన్నారు

ఎస్సీ ఎస్టీ నిధులను పక్కదారి పట్టించిన వైసీపీ ప్రభుత్వం

మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు

విశాలాంధ్ర -చిత్తూరు : ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా దారి మళ్లించిందని మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు ధ్వజమెత్తారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేకంగా ఎటువంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. ఎస్సీ ఎస్టీలను చంపి డోర్ డెలివరీ చేసిన నాయకులకు మాలలు ఓటు వేయొద్దని పిలుపునిచ్చారు. జిల్లాలో టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు మాల మహాసభ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నేతలు, రాజ్ కుమార్. ధనుంజయరావు. మునుస్వామి. ఎస్ విజయభాస్కర్.విజయ్ కుమార్. చిట్టిబాబు విజయ్ కుమార్, ఉష, రోజా, తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు శనివారం తెలుగుదేశం పార్టీ నుంచి వైసీపీలో చేరారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. శివారెడ్డి, మాతయ్య ఆధ్వర్యంలో వీరు వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎం. దుర్గారెడ్డి, ఎస్. వెంకట రెడ్డి, పి. రాఘవరెడ్డి, బి. వెంకటరెడ్డి, వెంకటరెడ్డి, బి.మహేష్ రెడ్డి, ఎస్. వెంకటరెడ్డి, మునిరెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, జగదీశ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వినాయక రెడ్డి, వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, చెంచుమునిరెడ్డి, సుబ్బారెడ్డి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇరకం దీవిలో ఫ్లాగ్ మార్చ్

విశాలాంధ్ర - తడ : శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి ట్రైనీ ఎస్ పీ మనీష్ దేవారాజ్ పాటిల్ ఆధ్వర్యం లో శనివారం బిఎస్ఎఫ్, పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు ఈ సందర్భంగా ట్రైనీ ఎస్ పీ ఇరకం దీవి ప్రజలతో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ఓటర్లకు ధైర్యాన్ని కల్పించడానికి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇరకం , ఇరకం కుప్పం గ్రామాలలో బిఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణం లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు అన్ని ప్రాంతల్లో బీనిర్వహించడం జరుగుతుందని,ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో సూళ్లూరుపేట సీ ఐ మధుబాబు ,తడ ఎస్ ఐ పీ నరసింహారావు పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి పార్టీని గెలిపించండి

బోయ కొండ మాజీ చైర్మన్ ప్రచారం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బోయకొండ మాజీ చైర్మన్ ఎస్.కె. వెంకటరమణ రెడ్డి వారి అనుచరులు జల్లి మనోహర్ చిత్తూరు జిల్లా టిఎస్ ఎస్ అధ్యక్షులు. టిడిపి పార్టీ మాజీ ఎంపీపీ డాక్టర్ కృష్ణవేణి జై కుమార్. మాజీ జెడ్పిటిసి రాధా కిషోర్ గౌడ్. మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్య శెట్టి ఆధ్వర్యంలో మండలంలోని కమ్మనపల్లి పంచాయతీలో ఇంటింటికి టిడిపి పార్టీ కరపత్రాలు పంచుతూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగా బోయకొండ మోడీ చైర్మన్ ఎస్ కె. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ టీడీపీ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలమనేర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి గెలుపొందేలా నియోజకవర్గంలో ఓటర్లకు అధిష్టానం ప్రవేశపెట్టిన పథకాలు జరగబోయే అభివృద్ధి పై వివరించి తెలుగుదేశం పార్టీ గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చలపతి. ఎం కొత్తూర్ మాజీ సర్పంచ్. కృష్ణమూర్తి టిడిపి పార్టీ కుటుంబ సభ్యులు అధిక అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పేదల భవిష్యత్తును మార్చే పరిపాలన వైయస్సార్‌దే

బియ్యపు శ్రీవాణిరెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : పేదింటి భవిష్యత్తును మార్చే పరిపాలన వైయస్సార్ ప్రభుత్వందే అని, కరోనా కష్టకాలంలో మీకు అందుబాటులో ఎవరున్నారో ఓటర్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బియ్యపు శ్రీవాణి రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రేణిగుంట మండలం అత్తూరు గ్రామ పంచాయతీలో అత్తూరు, ఎస్సీ కాలనీ, అరుంధతి వాడ, అమ్మవారి పట్టెడ లలో శనివారం బియ్యపు శ్రీవాణి రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపలో జగనన్న పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులతో మమేకమవుతూ తాము గెలిచినప్పటి నుండి అనునిత్యం ప్రజా సేవలో తరిస్తూ కరోనా కష్టకాలంలో మీకు తోడుగా నిలిచిన తన భర్త బియ్యపు మధుసూదన్ రెడ్డికి మీ అందరి ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్య రాణి, సర్పంచ్ ప్రసాద్, దయాకర్ రెడ్డి,వెంకట రామి రెడ్డి, రవికుమార్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, త్రివిక్రమ్ , రామయ్య, బాల, సాంబ, హరినాథ్ యాదవ్, సునీల్, చిట్టి యాదవ్, సతీష్, ప్రేమ్, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు, వార్డుమెంబర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలంలో తెదేపా ప్రచారం

విశాలాంధ్ర - వి.కోట: వి. కోట మేజర్ పంచాయతీ లో తెలుగుదేశం పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. ఈ నెల 13 వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజి మంత్రి అమర్నాథ్ రెడ్డి ని, ఎంపీ అభ్యర్థిగా దగ్గుమల్ల ప్రసాద్ రావును గెలిపించాలని ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో నారాయణ స్వామి, ప్రధాన కార్యదర్శి ముకుంద నాయుడు, యూనిట్ ఇన్చార్జ్ రాము, బూత్ కన్వీనర్ ప్రభాకర్, ప్రతాప్, మురుగేష్, సతీష్, అమర, మురళి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వండి

-బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం 19వ వార్డు పరిధిలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బొజ్జల రిషితారెడ్డికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

పాకాలలో భారీగా అక్రమ మద్యం స్వాధీనం

10 లక్షల విలువచేసే పాండిచ్చేరి మద్యం పట్టివేత

పట్టుబడ్డ కూలీలు ,పరారీలో అసలు నిందితులు

విశాలాంధ్ర - పాకాల : ఎన్నికల ముంగిట పాకాలలో భారీ స్థాయిలో పాండిచ్చేరి మద్యం పట్టుబడటం సంచలనం రేకెత్తిస్తోంది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అన్ని చెక్ పోస్ట్ లను దాటి పాండిచ్చేరి నుండి పాకాల కు దర్జాగా మద్యం చేరడం వెనుక పెద్ద ముఠా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి సీఐ రాజగోపాల్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం రాత్రి పాకాల మండలంలోని పంటపల్లి గ్రామ సమీపంలో అక్రమ మద్యం దిగుమతి అవుతోందన్న పక్కా సమాచారం మేరకు ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలతో కలిసి తమ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లగా పంటపల్లి గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల వద్ద ఒక ఐచర్ వాహనం నుండి సమీపంలో గల షెడ్డులోనికి ఇద్దరు వ్యక్తులు మద్యం దించుతూ కంటపడ్డారు. తమ రాకను గుర్తించిన డ్రైవర్ అక్కడ నుంచి పరారవ్వగా ఆలీ , హుస్సేన్ అనే ఇద్దరిని అదుపులోకి తీసుకొని 199 బాక్స్ ల పాండిచ్చేరి మద్యంతోపాటు ఐచర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కొక్క బాక్స్ నందు 48 మద్యం బాటిల్లు ఉన్నాయని వీటి విలువ 10 లక్షల రూపాయలు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ మద్యం ఎక్కడి నుండి వచ్చింది ఎవరు తెప్పించారనే కోణంలో విచారణ జరుపుతున్నామని ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు. మండలంలో ఎక్కడైనా అక్రమ మద్యం , నాటు సారా ఉన్నట్లయితే తమకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.

గణేష్ యాదవ్ యువసేన టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - పలమనేరు : మాకు ఉపాధి కల్పిస్తామని మాలో ఆశలు కల్పించి తన పేరిట సేవా కార్యక్రమాలను ముందుండి చేపట్టి సమాజంలో పేరు వచ్చేందుకు కృషి చేసిన మమ్మల్ని గణేష్ యాదవ్ నమ్మించి నట్టేట ముంచాడని ఆ యువసేన నాయకులు ఆరోపించారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం మాజీమంత్రి అమర్నాథరెడ్డి సమక్షంలో గణేష్ యాదవ్ యువసేన నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువసేన నాయకుడు అనిల్ రాయల్ మాట్లాడుతూ..... పదేళ్లుగా ఓ వ్యాపారవేత్తకు అండగా నిలిచి ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని అయితే ఆ వ్యక్తి ఎన్నికల సమయంలో కొన్ని ప్రలోభాలకు లొంగి తప్పుడు నిర్ణయం తీసుకొన్నారన్నారు. అందుకే తాము ఆయన నుంచి వీడి ముకుమ్మడిగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ సందర్భంగా యువసేనకు చెందిన మురళి వెంకటేష్ అలియాస్ దాము, అశోక్, రమేష్, యుగేంద్ర,హరికృష్ణ, లోకేష్,ముని,వెంకటరెడ్డి, మంజునాథ్ గౌడు, జ్ఞానేంద్ర, శివా,దినేష్,భార్గవ్,అభి తదితరులు టిడిపిలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమమే టిడిపి ధ్యేయం

టిడిపి శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జి యస్.సి.వి నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ముస్లిం మైనార్టీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, అందుకు చంద్రబాబు నాయుడు టిడిపి మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు లబ్ధిచేకూరే అనేక సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారని టిడిపి పార్టీ శ్రీకాళహస్తి,సత్యవేడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జి యస్. సి. వి నాయుడు ముస్లిం మైనార్టీ ఓటర్లకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు, ప్రస్తుత టిడిపి పార్టీ శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల ఇన్‌ఛార్జి యస్. సి. వి నాయుడు శనివారం సత్యవేడు నియోజక వర్గంలోని బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో పల్లమాల, పల్లమాల కండ్రిగ, పచ్చాలమ్మ కాలని, పార్లపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. సత్యవేడు నియోజకవర్గం టిడిపి-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్చార్జిలు, నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి గ్రామంలోనూ సాదర స్వాగతం పలుకుతూ, పూలమాలలు శాలువాలతో సత్కారాల చేస్తూ, గ్రామాల్లోకి ఆహ్వానించారు. ముస్లిం మైనార్టీల ను కలిసి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముస్లిం మైనార్టీలకు చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమ ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్ గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయి అని యస్.సి. వి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, నారాయణ యాదవ్, భాస్కర్ నాయుడు, ప్రకాష్ యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యంఆర్పీయస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిఏ కూటమి అభ్యర్ధులను గెలిపించండి

బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఈ నెల 13వ తేదిన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని, ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులు శనివారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ గౌరవనీయులు కోలా ఆనంద్ కుమార్ సూచనలతో ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులైన తిరుపతి పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్‌కు కమలం గుర్తుకి, శ్రీకాళహస్తి అసెంబ్లీ తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డికి సైకిల్ గుర్తుకి మద్దతుగా వెలగపల్లి వరప్రసాద్ కుమార్తె డాక్టర్ స్ఫూర్తి ముఖ్య అతిథిగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బేరి వారి మండపం దగ్గర నుండి ఎన్నికల ప్రచారం చేపట్టి ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిని, బిజెపి ఎంపి అభ్యర్థి వరప్రసాద్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి చాగణం శైలజ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ప్రజ్ఞ శ్రీ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమర్నాథ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, పుణ్యం ఢిల్లీ కుమార్, మద్దు వాసు యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, వీరా స్వామి ఆచారి, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇమిడి శెట్టి మోహన్ రావు, ఈశ్వరయ్య, శేషుకుమార్, యువ మోర్చా సభ్యులు రమేష్ నాయుడు, ఢిల్లీ కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిని చెన్నపట్నం చేస్తా - అమరనాథ్

విశాలాంధ్ర - చంద్రగిరి: తనను ఆదరించి గెలిపిస్తే చంద్రగిరిని చెన్నపట్నం చేస్తానని జై భారత్ నేషనల్ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి తురక అమర్ నాథ్ తెలిపారు. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో శనివారం ఆయన చంద్రగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జై భారత్ నేషనల్ పార్టీ మేని ఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా చంద్రగిరి ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ఏ పార్టీ అధికారంలో ఉన్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. తమ పార్టీ అధ్యక్షుడు జెడి లక్ష్మీనారాయణ ప్రకటించినట్లు ప్రతి నియోజకవర్గానికి 100 కోట్లు కేటాయిస్తారని చంద్రగిరిని ఊహించని రీతిలో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు. బానిస బతుకులు మనకు వద్దు మన బిడ్డల భవిష్యత్తు ముద్దు ఆలోచించి ఓటు వేసుకో మీ తలరాతన మార్చుకో ఓటు అనే ఆయుధంతో సమ సమాజాన్ని నిర్మించుకో మనం వేసే ఓటు ఐదు ఏళ్ళు అన్నం పెట్టేలా ఉండాలి ఒకరోజు బిర్యానీ పెట్టేలా కాదని ప్రజలకు ఓటు యొక్క విలువను వివరించారు. ధన స్వాములు బరిలో ఉన్నారని వారు అందించే తాయిలాలకు మోసపోకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచే తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి తమ పార్టీ గుర్తు అయిన బ్యాటరీ టార్చ్ గుర్తుపై తమ ఓటు ముద్రించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో ధన ప్రవాహం ఉంటుందని ఓటుకు వారు ఇచ్చే 1000 అయితే రోజుకి ఎంత? అలాగే 5000 ఇస్తే ఐదు సంవత్సరాలకు అనగా 1825 రోజులకు రోజుకు 2.74 పైసలు చొప్పున పడుతుందని మనం వారికి అమ్ముడు పోయి బానిసలుగా బతకరాదన్నారు.

బిడ్డలు భవిష్యత్తు కోసం టీడీపీని గెలిపించుకోండాం

మహిళా సాధికారత తెదేపా తోనే సాధ్యం

విశాలాంధ్ర - చంద్రగిరి: బిడ్డలు భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ ని గెలిపించు కొందామని మహిళలు ముక్తకంఠంతో నినదించారు. వైకాపా పాలనలో మహిళలకు భద్రత కరువైందని మహిళా సాధికారిక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలుగింటి ఆడపడుచులు బజార్ వీధిలో ప్రచారం కొనసాగించారు. జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు రాజుల గారి వినోద్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి ల ఆధ్వర్యంలో చంద్రగిరిలోని ప్రతి దుకాణదారులకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం సాగించారు. అక్క చెల్లెమ్మల అభయహస్తం ద్వారా సంఘాలలో పొదుపు చేసుకున్న భీమా సొమ్మును దిగ మింగేసారన్నారు. 50 శాతం సంఘాలకు ఆసరా డబ్బులు అందలేదన్నారు. ప్రకటించిన పథ కాలలో అనేక కోతలు విధించి నిజమైన లబ్దిదారులను పథకాలకు దూరం చేయడమే జగన్ పని అని విమర్శించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతికి జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న జగన్ తన ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయక రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను మోసగించారని తెలిపారు. నా అక్క చెల్లెలు అంటున్న జగన్ తన సొంత తల్లి చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్ర మహిళలకు ఎలా న్యాయం చేయగలడో చెప్పాలన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో మన రాష్ట్రానికి రాజధాని ఫలానా అని చెప్పుకోలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం అగరాల సమీపంలో జరిగిన హలో లోకేష్ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటానని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేసిన ప్రసంగాన్ని, చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల పాలనలో లక్షల ఉద్యోగాలు ఇచ్చారని జగన్ ఐదేళ్ల పాలనలో ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్న తెదేపా ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు చేసిన ప్రసంగాన్ని, వీరులు వాలీలు, కుక్కలకి ఆశ పడద్దని నా శ్వాస ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీకి మచ్చ రానివ్వకుండా ఎవరికి ఏ ఆపద వచ్చినా క్షణాల్లో కాపాడుతానని రానున్న ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా దగ్గుమల్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గా నన్ను (పులి వర్తి నాని) ని గెలిపించాలన్న పులివర్తి నాని ప్రసంగాన్ని వాళ్ల ప్రజలకు చేరవేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని గెలిపించి ప్రజలంతా పథకాలు అందుకోవటానికి సిద్ధంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, సుబ్బు మ్మ, ధనమ్మ, సుమతి, కాపు విధి సునీల్,నాయుడమ్మ, మాని కొండ కన్నయ్య నాయుడు,గురవారెడ్డి మహిళలు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ 16,571 మంది ఓటర్లు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 5, 6 వ తేదిలలో ఓటు హక్కు రిజిస్టరు అయిన సంబందిత ఆర్ ఓ ల కార్యాలయాలలో తమ ఓటును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం ఫారం-12, 12-డి ద్వారా 16,571 మంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవడం జరుగుతుందని తెలిపారు. చిత్తూరు జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 5,6 వ తేదిలలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు అవకాశం కల్పించటం జరుగుతుందని ఇందుకు సంబందించి ఏప్రిల్ 26వ తేది వరకు ఫారం 12, 12-డి లకు సంబంధించి దరఖాస్తులు అందాయన్నారు. చిత్తూరు జిల్లా లో ఎన్నికల విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగిన 11,042 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 929 మంది అత్యవసర సర్వీసుల శాఖలైన వైద్య, పశుసంవర్ధక, ఇతర శాఖల ఉద్యోగులు తమ ఓటు హక్కు రిజిష్టరు అయిన సంబంధిత ఆర్ ఓ కార్యాలయాలలో ఈ నెల 5,6వ తేదీలలో, చిత్తూరు జిల్లా లో ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగిన 3,449 మంది ప్రభుత్వ ఉద్యోగులు, 585 మంది అత్యవసర సర్వీసుల శాఖల ఉద్యోగులు ఈ నెల 5, 6వ తేదిలలో జిల్లా సచివాల యంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవచ్చునని తెలిపారు. ఈ నెల 5న పి ఓ లు, ఎ పి ఓ లు , ఓ పి ఓ, మైక్రో అబ్జర్వర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ రోజున ఎన్నికల విధుల లో పాల్గొంటున్న అత్యవసర శాఖల ఉద్యోగులు 6వ తేదిన తమ ఓటు హక్కును పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ను వినియో గించుకోవడానికి ఈ నెల 5, 6వ తేదీలలో మాత్రమే అవకాశం వుందని గడువు దాటినా అనంతరం పోస్టల్ బ్యాలెట్ అనుమతించ బడదని ఈ విష యాన్ని గమనించాలని తెలిపారు. చిత్తూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి చిత్తూరులో ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రభుత్వ ఉద్యోగు లు వివిధ కారణాల ద్వారా ఏప్రిల్ 26వ తేదిలోపు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకోలేనివారు ఈ నెల 5, 6వ తేదీలలో తమకు ఓటు ఉన్న సంబందిత ఆర్ ఓ కార్యాలయాలలో తమ ఓటు హక్కువినియో గించుకోవడానికి అవకాశం కల్పించటం జరిగింద న్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే సమయంలో తమ వెంట ఆధార్ కార్డు, ఓటరు ఐ డి, ఎన్నికల విధులకు సంబం ధించి ఉత్తర్వులు తప్పక తీసుకు రావాలని వివరించారు. హెూం ఓటింగ్ విధానం ను వినియో గించు కోవడానికి అర్హత పొందిన 566 మంది ఈ నెల 6, 7వ తేదీ లలో తమ ఓటు హక్కు ను వినియోగించు కునే అవకాశం కల్పించడం జరిగిందని, సూచించిన తేదీల్లో హెూం ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని తెలిపారు. జిల్లాలో 3,380 మంది సర్వీసు ఓటర్లు తమకు అందిన పోస్టల్ బ్యాలెట్ ను డౌన్లోడ్ చేసుకొని తమ పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకో వాలని తెలిపారు. ఉదయం 9 .30గంటల నుంచి సాయం త్రం 6 గంటలకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని. ఇందుకోసం ప్రతి నియో జకవర్గంలో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

విద్యా ,వైద్య రంగానికి పెద్దపీట వేస్తాం

- ఎన్‌డిఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో.విజనరీ లీడర్., టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో తాను ప్రజాసేవ చేయడానికి వచ్చానన్నారు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు. చెప్పారు. శనివారం చిత్తూరులో జరిగిన మీట్ ద ప్రెస్ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ నన్ను నన్నుగానే చూడాలని, ఇతరులతో పోల్చవద్దంటూ విజ్ఞప్తి చేశారు. తాను రాజకీయాలకు కొత్త అయినప్పటికీ.., రాజ్యాంగంతో పాటు ప్రజాస్వామ్య విలువలంటే అత్యంత గౌరవమన్నారు. అంతేకాక దేశానికి సేవలందించిన అనుభవం తన సొంతమన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధే తన అజెండా అన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో తాను ఎన్నో సమస్యలు గుర్తించానని, తాను గెలిచిన వెంటనే వాటికి పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు. ముఖ్యంగా పరిశ్రమలు ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, నిరుద్యోగ యువతీ యువకుల ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడతా నన్నారు .పారిశ్రామిక వేత్తలు కావాలనుకునే వారికి అన్నిరకాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. ఇకపోతే తన పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సాగు, తాగు నీరు సమస్యకు చక్కటి పరిష్కార మార్గాన్ని చూపుతానన్నారు.మరి ముఖ్యంగా అన్నదాతలకు చేయూతనిచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే చేనేతలకు బాసటగా నిలిచి, వారిని ఏ మేరకు ఆదుకోగలమో.అన్న అంశాలను పరిశీలిస్తామన్నారు. అన్ని రంగాలలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా టిడిపి పనిచేస్తుందన్నారు. తనను గెలిపిస్తే విద్యా, వైద్య రంగాలతో పాటు చిత్తూరు పార్లమెంటును పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచే స్తానన్నారు తాను గెలిచిన వెంటనే తన ఆఫీసులో హెల్ప్ లైన్ అందుబాటులో ఉంటుందని, ప్రజలకు నిత్యం సేవలందిస్తుందని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే కూటమిని ఆదరించాలని, తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ జలక్

టిడిపిలోకి దొడ్డారెడ్డి కుటుంబం

విశాలాంధ్ర-తిరుపతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదరుదెబ్బ తగిలింది. స్థానిక పెద్దకాపు వీధికి చెందిన దొడ్డారెడ్డి కుటుంభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి తెలుగుదేశం పార్టీలో చేరింది. దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి నేతృత్వంలో దొడ్డారెడ్డి ప్రకాష్ రెడ్డి,జికే రమణ, జికే సుధ, మునిరత్నం, రమణారెడ్డి, ప్రసాద్, బి.గణేష్, తాతయ్య, పెరు మాల్, జయరాం, శరహరి, హరి, ప్రసన్న, మణితో పాటు వందమంది టిడిపిలో చేరారు. వీరికి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరసింహ యాదవ్ పార్టీ కండు వా కప్పి తెలుగు దేశంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీని వాసులు మాట్లాడుతూ భూకబ్జాలు, కమిషన్ లతో ఐదేళ్ళుగా తిరుప తిని పట్టిపీడించిన భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలకు రాజ కీయ సన్యాసం తప్పదని అన్నారు. తిరుపతిలో ప్రశాంత వాతావరణం ఎన్డీఏ లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతో విసిగి ఎన్డీఏ కూటమి వైపు చూస్తున్నారని ఆయన తెలపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డికి ప్రాధాన్యత దక్కలేదని తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు నరసింహయాదవ్ చెప్పారు. టిడిపిలో దొడ్డారెడ్డికి సముచిత స్థానం ఇస్తామని ఆయన తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడుల పాలనలోనే తిరుపతి అభివృద్ధి జరిగిందని నరసింహ యాదవ్ చెప్పా రు. కరుణాకర్ రెడ్డి పాలనలో తిరుపతి గంజాయి కేంద్రంగా మాత్రమే అభివృద్ధి చెందిందని ఆయన విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సుగుణ మ్మ మాట్లాడుతూ కరుణాకర్ రెడ్డి అహంకారపూరిత పాలనను ప్రజలు తిరస్కరించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తిరుపతిలో ఎన్డీఎ కూటమి జయకేతనం ఎగురవేస్తుందని ఆమె స్పషం చేశారు. మాజీ ఎమ్మెల్యే మోహన్ మాట్లాడుతూ 2004 ఇళ్ళు మాత్రమే ఉన్న కరుణాకర్ రెడ్డి కుటుంబానికి 2024నాటికి వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయో ప్రజలకు తెలిపాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అభినయ్ రెడ్డి తన తల్లి,తండ్రి, భార్య ఆస్తులను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మబ్బు దేవనారాయణ రెడ్డి, పులుగోరు మురళీ, కృష్ణయాదవ్, ఆర్సీమునికృష్ణ, చినబాబు, ఆముదాల తులసి, పుష్పావతి పాల్గొన్నారు.

తిరుచ్చి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి : శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు అయ్యారు. ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, సూపరింటెండెంట్ తెనే పల్లి వెంకటస్వామి, ఆర్జితం ఇన్స్పెక్టర్ ఆనంబట్టు దనశేఖర్ అర్చకులు కె యస్ రాజు స్వామీ, రవి చంద్రన్ అధ్యాపక, డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక , ఘనాపాటి తిరువెంగాడం పరిచారిక, జమేధర్ జలంధర్ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి మోడీ ప్రభుత్వం చేసింది ఏమీలేదు

- మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర- సత్యవేడు: భారతదేశ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతామోహన్ తేల్చి చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సత్యవేడు పట్టణంలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ మేనిఫెస్టో కర పత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద చింత మోహన్ మాట్లాడుతూ గత పది ఏళ్ల మోడీ పాలనలో ప్రపంచంలోనే అత్యంత కుబేరుడు గా ఆదానిని చేసారే తప్ప అభివృద్ధి ఆశించిన మేర జరగలేదన్నారు. దేశంలో 20 కోట్ల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తానన్న మోడీ ఆచరణలో ఒక్క ఉద్యోగం కల్పించిన దాఖలాలు లేవు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీసిటీ ఏర్పాటు నేపథ్యంలో 60 వేల మంది యువతకు ఉద్యోగం కల్పించగా, మోడీ ప్రభుత్వంలో ఉద్యోగ కల్పన శూన్యం అన్నారు. మోడీ ఎన్నికల ప్రచారాలలో పేదవారు తనను ప్రేమిస్తున్నారని అబద్ధ ప్రచారం చేస్తున్నా డని మోడీని కొంతమంది సంపన్నులు మాత్రమే ప్రేమిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అంతేగాక దేశ ప్రజల మధ్య మతతత్వ కులతత్వ ద్వేషాన్ని పెంచుతూ పోతున్న మోడీకి చివరకు అంతిమ గడియలు దగ్గర పడ్డాయని ఆరోపించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో బిజెపికి 100 సీట్ల లోపు రావడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.కేంద్ర ంలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తధ్యమని ధీమా వ్యక్తం చేశారు. మరి సొంత చెల్లెలకి సమాధానం చెప్పలేనటువంటి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమ య్యారన్నారు .జెండాలు కట్టుకొని ఎక్కువ మందిని పోగు చేసినంతమాత్రాన జగన్మోహన్ రెడ్డి గెలుపు సాధ్యం కాదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చా

- బీసీవై పార్టీ అధినేత బి.రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: బీసీవై పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ ఐదు సంవత్సరాల కిందట పుంగ నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా దుర్మార్గాలు దౌర్జన్యాలు అవినీతి పాలన అంతం చేయడం కోసం ప్రజా జీవనంలోకి వచ్చి రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు నాకు రాజకీయంగా మద్దతు ఇస్తాం అన్న పార్టీలు చివరి నిమిషంలో ఎలాంటి మద్దతు ఇవ్వకపోవడంతో ఒక రాజకీయ పార్టీ బీసీవై పార్టీని స్థాపించడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న రౌడీయిజం గూండాయిజం అవనీతి పాలనపై ఎప్పటికప్పుడు పోరాటం చేయడం జరిగిందన్నారు నియోజవర్గంలో ప్రజల నుండి నాకు మద్దతు రావడంతో వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నన్ను టార్గెట్ చేస్తూ నాపై అక్రమ కేసులు పెట్టడం దూషించడం నా ఇంటిపై దాడి చేయడం నా నాయకులు నా కార్యకర్తలపై అక్రమ కేసులు ఎస్సీ ఎస్టీ హత్యాయత్నం కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు అయినా కూడా భయపడేది లేకుండా ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరిగిం దన్నారు అందులో భాగంగా 2024 మే 13న జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమై ఏప్రిల్ 25న నామినేషన్ వేయడం జరిగిందన్నారు నామినేషన్ వేసినప్పుడు ప్రజలు నుండి నాకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతిరోజు ఏదో ఒక రూపంలో అక్రమ కేసులు పెట్టించడం జరిగిందన్నారు అంతేగాక నాలుగు రోజులు పాటు నియోజకవర్గంలో ప్రచారం చేయగా ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక సదుం మండలంలో మా నాయకులపై నాపై రాళ్లతో దాడిచేసి దాదాపు 15 వాహనాలను మంత్రి అనుచరులు ధ్వంసం చేయడం జరిగిందన్నారు మాపై దాడి చేసి మా వాహనాలు ధ్వంసం చేసిన పోలీసులు మాత్రం మాపై అత్యా యత్నం కేసులు పెట్టి మా నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బం దులు పెట్టడంజరిగిందన్నారు. నన్ను ఒంటరి వాడిని చేయడంతో పాటు మన కార్యకర్తలను చల్లా చదరం చేయడం జరిగింది మొన్నటికి మొన్న మా ఇంటి లో ఆడవాళ్ళు పిల్లలు ఉంటే ఇంటి కొందరు వెళ్లి డ్రమ్స్ కొట్టి డాన్సులు చేసి నన్ను అవమానపరచడం జరిగింది అయి నాను నియో జవర్గ అభివృద్ధి కొరకు నియోజవర్గంలో ఉన్న దోపిడీ దౌర్జన్యం అవినీ తిని సాగనంపడం కోసం పోటీ చేయడం జరుగుతుందని చెరుకు గుర్తుపై ప్రజలు ముందుకు వచ్చి ఓటు వేయాలని కోరుతున్నామన్నారు.